
# మా చెల్లెలి పెళ్ళి!

హరిశ్చంద్ర ప్రసాద్



పెళ్ళికాక వయసు మీరిపోతున్న కన్యలు తమంత తాము సుఖంగా ఏర్పాటు చేసుకుని జీవిస్తూంటే 'పెళ్ళి' కానందున వారిని లేచిపోయినవారిగా తక్కువచేసి చూడడం భావ్యమా?

"వధువు వయస్సుకంటె వరుడి వయస్సు ఎక్కువగా ఉండాలి." ఇది మనువు చెప్పిందో, కాదో కాని ఈనాటి వివాహ వ్యవస్థలోని నియమాల్లో ఒకటి.

"సీతకంటె రాముడి వయస్సు తక్కువటగా!" మరి ఆనాటి వివాహపు నియమాలు ఏమిటో? దశరథుడు నలుగురు కొడుకులను ముగ్గురు భార్యలతో కన్నాడు. రాముడు ఏకపత్నీవ్రతుడు. ఒకే కాలంలో అనేక నియమాలా? అందులో సామ్యం కాకుండా పోవటమూను.

"ఏమో రామాయణాన్ని సాంఘిక చరిత్రగా అధ్యయనం చెయ్యాల్సిన అవసరం ఉంది" అనుకున్నాను నేను. వివాహ వ్యవస్థమీద నాకు కొన్ని అభిప్రాయాలు ఉన్నాయి. అన్ని కాకపోయినా కొన్ని అయినా నా పెళ్ళి సందర్భంలో అమలు చేద్దామని అనుకున్నాను. కాని నా పెళ్ళి కంటెముందు మా చెల్లెలు పెళ్ళి వుంది. అందుచేత మా చెల్లెలి పెళ్ళి విషయంలో నేను కొన్ని నిర్ణయాలు తీసికొన్నాను. (వచ్చిన చిక్కల్లా నా అభిప్రాయాలను మా చెల్లెలు త్రోసేస్తుంది.)

"స్వయంవర పద్ధతి పెడితే ఎలా వుంటుంది అంటావు?" ఓసారి మా సుగుణను అడిగాను. అదే నా అభిప్రాయం అంటూ దీనికి మా సుగుణ ఒప్పుకోలేదు. పైగా తన పెళ్ళి విషయంలో నా బోడి పెత్తనాన్ని ఆమె గర్హించింది. పైగా స్త్రీలో భావ విప్లవం ఎపుడో వచ్చిందట వచ్చిందా?

ఆధునిక తెలుగు వాఙ్మయంలో (ముఖ్యంగా కథలు, నవలలు) స్త్రీలో భావ విప్లవం తీసుకురావటానికి ప్రయత్నించిన వారిలో.... (యుగకర్తలను వదిలి వేద్దాం!) చలం, కొడవటిగంటి కుటుంబరావు, రంగనాయకమ్మ, లత, వాచస్పతి. ఇందులో ఎవరి అభిప్రాయాలు వారివి. అయితే స్త్రీ జనోద్ధరణ గురించి వీరు వ్రాసేరు అని అనుకునేవాళ్ళు ఉన్నారు. "ఏమిటో ఈ వ్రాతలు" అన్నవాళ్ళు ఉన్నారు. ఏది ఏమైనా, వీరి రచనల ప్రభావం సంఘంమీద ఉంది. గుడ్డిలో మెల్లగా నేను మా చెల్లెలులో భావ విప్లవం తీసుకురావటానికి ప్రయత్నం చేస్తూంటాను. వచ్చిన చిక్కల్లా ఆమె నా కంటెఒకడుగుముందుంటుంది. దెబ్బైశాతం స్త్రీలు "ప్రిమిటివ్" అన్న కుటుంబరావుగారి వ్యాఖ్య మా చెల్లెలి విషయంలో అపవాదం. అతివ్యాప్తి దోషంకూడ ఉంది. తెలుగు "ఫిక్షన్" గురించి ఎందుకు చెప్పానంటే మా సుగుణ అందులో పరిశోధన చేస్తుంది గనుక. సుగుణయే మా చెల్లెలు అని నేను చెప్పనక్కర్లేదనుకుంటాను.

"స్త్రీలో భావ విప్లవం ఎపుడో వచ్చింది. ఆచరణలో అవరోధాలు చాలా ఉన్నాయి. మన సంప్రదాయాలు అడ్డు గోడల్లా వున్నాయి. ముఖ్యంగా స్త్రీకి స్త్రీయే అడ్డుగోడ"-మా సుగుణ చేసే వ్యాఖ్యానాల్లో ఇదొకటి. దీన్ని నేను ఆణిముత్యం అంటాను. ఎందుకంటే స్త్రీగా వుండి స్త్రీని నిందించటం ఈ మధ్య ఓ గొప్పతనం. కాని నా సంతోషం కాస్సేపే.

"మీ మగవాళ్ళు కూడాను" అనేస్తుంది మా చెల్లెలు వెంటనే.

మా ప్రక్కింట్లో కలెక్టరుగారు వుండేవారు. వారికో అమ్మాయి ఉండేది. మా సుగుణకు ఆమెకు పల్లమాలిన స్నేహం. వాళ్ళిద్దరూ ఏం రాచకార్యాలు చేసేవారో కాని, రాత్రిళ్ళు పొద్దుపోయి వచ్చేవారు. మా చెల్లెలును నేనెప్పుడూ అనుమానించలేదు కాని, సంఘం నన్ను భయపెట్టేది.

"నువ్వు రాత్రిళ్ళు పొద్దుపోయి వస్తే నేనికఊరుకోను." నేను అన్నదానికి సమాధానంగా నవ్వింది సుగుణ.

## ప్రసిద్ధ సంప్రదాయ చిత్రకారుడు

# శ్రీ వెల్లటూరి పూర్ణానందశర్మ

(శ్రీ వెల్లటూరి పూర్ణానందశర్మ చిత్ర కళారాధన ప్రారంభించి ఇరవై ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ వ్యాసం ప్రచురిస్తున్నాం. శ్రీ శర్మ ఆంధ్రప్రదేశ్ లలిత కళా ఎకాడమి కార్య నిర్వాహక సంఘం సభ్యుడుగా ఇటీవలనే ఎన్నికైనారు)

ఈనాడు ఆంధ్రదేశంలోని అగ్రశ్రేణి చిత్రకారులలో శ్రీ వెలటూరి పూర్ణానందశర్మ ఒకరు. వీరు నవంబరు ఒకటవ తేదీన 1934లో గుంటూరు జిల్లా, రేపల్లె



తాలూకా వెల్లటూరులో జన్మించారు. ఏ చిత్రకళాశాలలోనూ శిక్షణ పొందకుండా స్వశక్తితో సాధనచేసి డ్రాయింగ్ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత పొందారు.

సర్వసాధారణంగా వీరు సంప్రదాయ చిత్రకళా రీతులలో చిత్రాలు గీస్తుంటారు. నూనె రంగుల కంటే జల వర్ణాలలో చిత్రాలు సృష్టించడం వీరికి అభిమానం. మిశ్రమ వర్ణంగాని ప్రాధమిక రంగులలో చిత్ర రచన కొనసాగిస్తారు. వెయికి పైగా రేఖా చిత్రాలు, శతాధికంగా వర్ణ చిత్రాలు ఇంత వరకు వివిధ పత్రికలలో ప్రచురింపబడ్డాయి.

వీరు 1954 నుంచి జాతీయముగాను, రాష్ట్ర స్థాయిలో జరిగే వివిధ చిత్రకళా పోటీలకు ప్రదర్శనలకు తమ చిత్రాలు పంపి అసంఖ్యాకంగా యోగ్యతా పత్రాలు, రజత పతకాలే కాక నగదు బహుమతులు కూడా గెల్చుకున్నారు.

వివిధ ప్రాంతాలలో వీరు తమ వ్యక్తిగత చిత్రకళా ప్రదర్శనలు నిర్వహించి కళా విమర్శకుల మన్ననలు, సన్మానాలు పొందారు.

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఏర్పాటైన తరతరాల తెలుగు జాతి చిత్రకళా ప్రదర్శనకు వీరు నూనె రంగులలో చిత్రించిన "బృహత్కథ – గుణాఢ్యుడు" వీరి కళా ప్రతిభకు మచ్చుతునక.

గత పది సంవత్సరముల నుంచి వీరు వెల్లటూరులో "నవరంగ్ చిత్రకళా నికేతన్" అను చిత్రకళా సంస్థను స్థాపించి ప్రతి సంవత్సరం అఖిల భారత స్థాయిలో బాలలకు, యువకులకు చిత్రకళా పోటీలు. ప్రదర్శనలు జయప్రదంగా నిర్వహిస్తూ చిత్రకారులను ప్రోత్సహిస్తున్నారు. ప్రస్తుతం వీరు వెల్లటూరులో చిత్రకళోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. నానాటికి పతనమైపోతున్న సంప్రదాయ కళా రీతులను పునరుద్ధరించాలని వీరి జీవితాశయం.

—సంకర చలపతిరావు



చిత్రకళారాధనలో శ్రీ పూర్ణానందశర్మ

---

"ఆమెకేం. తలెక్క దుకుతారు. ఏం జరిగినా గప్‌చుప్‌గా పెళ్ళి అయిపోతుంది, మనం త్రిశంకు స్వర్గంలో వున్నాం."

"నీ లాంటి మగాళ్ళు వుండబట్టే సంఘం ఇలా వుంది!" అంటూ అన్నం తినకుండా పడుకుంది. ఈ మాట నన్ను కొరడాతో కొట్టినట్టు అయింది. మా సుగుణ బాధ తనని అన్నందుకు కాదు కలెక్టరుగారి అమ్మాయిని కలిపినందుకు.

"ఉన్నవాళ్ళకో నీతి, లేనివాళ్ళకో నీతి ఉండదు అన్నయ్యా" అని లైటార్పి పడుకుంది. ఈ విషయంలో నే నోడిపోయాను.

"ఇది వృద్ధకన్య అయిపోదుకదా" అనిపించింది ఎవరెవరో రాసినట్లు కథల్లో. కొన్నాళ్ళకు మా నాన్నగారికి ఆ వూరి నుంచి ట్రాన్స్‌వర్ అయిపోయింది. అదే విషయం అయినా మా సుగుణ ఎక్కడికీ వెళ్ళటంలేదు ఇపుడు. క్రొత్త వూరు. క్రొత్త వాతావరణం.

"సుగుణా, రచనలు చేసే వాడిన్ని ఎందుకు పెళ్ళి చేసుకోవు?" మే మిద్దరమూ ఎపుడూ కలిసే భోంచేస్తాం. అపుడే వాదోపవాదాలు జరుగుతాయి కూడా. ఈ విషయంలో సుగుణది ఎపుడూ మౌనమే! ఎవరో అన్నారుట "కవిత్వం అబద్ధం" అని. అంటే రచన కూడా అబద్ధం అని ఎలా ఒప్పుకుంటాం? మార్క్సిస్టు అవగాహన ఈ నాడు వద్దనుకున్నా అందరి రచనల్లోను కనబడుతుంది. అటువంటప్పుడు రచన అబద్ధం ఎట్లా అవుతుంది? సుగుణది కూడా ఇదే ప్రశ్న! రచయితను పెళ్ళి చేసుకోను అని, సుగుణ అనడానికి వేరే కారణం ఉండితీరాలి.

ఇంతలో నాకు ఉద్యోగం అయ్యింది. సుగుణ, నేను ఎక్కువగా కలుసుకొనే అవకాశాలు తగ్గినాయి. కాని సుగుణ ఈ మధ్య సినిమాలు, షికార్లు ఎక్కువచేసింది. నేనొకరోజు ఇంటికి వచ్చేసరికి మాయింట్లో



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లవష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.

వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా రండి.

డా॥ దేవర

# ప్రముఖ ఎగ్జిబిటరు శ్రీ బాజీ ప్రసాద్ మృతి



ఆంధ్ర ప్రదేశ్‌లో ఫిలిం ఎగ్జిబిటర్లలో ప్రముఖుడైన శ్రీ ఆర్. వి. గిరిజా ప్రసాద్ అక్టోబరు 18వ తేదీ తెల్లవారు ఝామున 4–55 గంటలకు మరణించారు. ఆయన వయస్సు 60 సంవత్సరాలు. శ్రీ గిరిజా ప్రసాద్ బాజీ ప్రసాద్‌గా ప్రసిద్ధుడు. ఆయన అవివాహితుడు.

విజయవాడ లీలామహల్ ప్రొప్రయిటర్ అయిన శ్రీ గిరిజా ప్రసాద్ ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలి మాజీ అధ్యక్షుడు. మంచి క్రీడాకారుడు కూడా.

శ్రీ బాజీ ప్రసాద్ 1944లో విజయవాడలో లీలామహల్ నిర్మించి ఆంధ్ర ప్రదేశ్‌లో ఇంగ్లీషు చిత్రాల ప్రదర్శనకు మార్గదర్శకుడయ్యారు.

ఆయన మృతి పట్ల ఆంధ్రజ్యోతి సంతాపం వెలిబుచ్చుతోంది.

---

చిన్న సైజు గొడవ అవుతోంది.

"ఆ పిల్లకేం పెళ్ళి అయింది. మొగుడు ఊళ్ళోఉండే ఉద్యోగంకాదు. నీకు పెళ్ళి పెటాకులు వద్దా?" నాన్న కొంచెం కర్కశంగానే అంటున్నాడు. అప్పటికే రాత్రి పది అయింది.

"పెళ్ళి అయితే ఆడదానికి లైసెన్సు దొరికినట్టేనా? ఎవ్వరికైనా ఒకే నీతి నాన్నగారూ." నాన్నగారు మాట్లాడలేదు. మా అమ్మ ఈ విషయాల్లో భయం భయంగా చూసి, మాట్లాడుతుంది. కుటుంబరావు ఎప్పుడో రాసిన మాటలు గుర్తు వచ్చాయి. చలం ప్రబోధం ఏమైంది? ఏమో?

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
–శస్త్రచికిత్స
అవసరములేదు!

"ఆడది ఒంటరిగా తిరిగే రోజులు రాలేదు" అనుకున్నాను. ఆ రోజు ఆదివారం. నేను ఇంట్లో కూర్చుని ఏదో రాసుకుంటున్నాను. అప్పటికే మా సుగుణకు ఉద్యోగం వచ్చి పదిహేను రోజులైంది. మా అమ్మ, నాన్న ఎవరో భోజనానికి పిలిస్తే వెళ్ళారు. సుగుణ పరిగెత్తుకుంటూ వచ్చి–

"నా పెళ్ళి నిశ్చయమైంది అన్నయ్యా!" అంది. నాకు కొంచెం ఆశ్చర్యం కలిగించినా, వరకట్నం ఎలా తేవాలా అనుకుంటున్న నాకూ హాయి అనిపించింది. పైకి ఏమీ "అలా" అగపడకుండా.

"నాన్నగారికి చెప్పావా?" ఎందుకంటే మేము అక్కడకొచ్చి పదినెలలు కూడా కాలేదు.

"ఇంకా లేదు" అంది. సుగుణ తనకు కాబోయే భర్త గురించి చెప్పిన విషయాలివి: అతను ఆమె బాల్య స్నేహితుడు. చదువులో ఇద్దరూ సమానమే. ఇది కులాంతర మతాంతర వివాహం. పైగా అతను నిరుద్యోగి. అయినా తనకు నచ్చినవాడు. అతనికి నా అన్నవారు ఎవరూలేరు. ఏమో ఈ పెళ్ళి ఎలా జరుగుతుందో" అనుకున్నాను. కుటుంబరావు "పెళ్ళి చెయ్యకుండా చూడు" కథ గుర్తుకొచ్చింది.

పెళ్ళి తారీఖు నిర్ణయమైంది. తారీఖు నిర్ణయం మా నాన్నగారు చేశారు. కాని పెళ్ళి జరగలేదు. వాళ్ళు ఎక్కడో ఇల్లు తీసుకొని వుంటారు. రంగనాయకమ్మ "బలిపీఠం" గుర్తుకొచ్చింది. నాకేదో అనుమానం వేసింది.

ఓసారి నేను వాళ్ళింటికి వెళ్ళాను.

డాక్టర్ సుగుణ ఎమ్. ఏ; పి. హెచ్‌డి. అని వ్రాసివుంది. సుగుణ తన ఇంటిపేరు పెట్టుకోలేదు. మార్చుకోలేదు కూడా. ఇది కూడా ఆమె పట్టుదలయే కావచ్చు?

మామూలు మాటలు అయిన తరువాత నేనే అన్నాను.

"అది కాదు సుగుణా–ఇప్పుడు బాగానే వుంది. కాని పెళ్ళి చేసుకోకుండా, అతనితో ఇలా ఉండటం నాకేం బాగాలేదు. కనీసం రిజిష్టర్ మ్యారేజ్‌కూడా చేసుకోలేదుమీరు"

"పెళ్ళితంతు అంత అవసరమా?" అన్నది నాతో. చలం నా వీపుమీద కొట్టినట్టు అనిపించింది.

"చూడు అన్నయ్యా, అంత అతనికి ఇష్టంలేనపుడు నేనూ ఉండను. నాకు అతనిపై అసహ్యం పుట్టినపుడు పెళ్ళి బంధం అడ్డు వస్తుందా? ఇది మనస్సుకు సంబంధించిన విషయం."

"మరి పిల్లలు...." ఏదో అనేశాను.

"పిల్లలు ఎపుడు తల్లి దగ్గరే వుంటారు, అదికాదు అసలు మాకు ఇపుడు ఏమైంది?" అంతలో అతను పరిగెత్తుకుంటూవచ్చి,

"నాకు ఉద్యోగం వచ్చింది సుగుణా" అంటూ ఆమెను వాటేసుకున్నాడు. తరువాత నన్ను చూసి సిగ్గుపడిపోయాడు. నేను త్వరత్వరగా బయటికొచ్చేశాను.

"అసలు వాళ్ళనునేను ఎందుకు అనుమానిస్తున్నాను."

అర్థంలేదు. నా రక్తంలో ఇంకా పాత వాసనలు పోలేదు. నా మనో విశ్లేషణలో, మనువు, పతంజలి గుర్తు కొస్తారు. నాలో అభ్యుదయవాదం లేదు. చలం నేటి వివాహ వ్యవస్థ బూటకం అన్నాడేగాని, తనేదీదారి చూపలేదు. మిగతా వారంతా అంతే? నేను నా నిరయాలు ఎక్కడ?

ఇందులో మరో ఆశ్చర్యకరమైన విషయం వుంది. అతను మా సుగుణ కంటె అయిదేండ్ల చిన్నవాడు! నాకు ఆశ్చర్యం కల్గించిన విషయం అతను పెద్ద రచయిత!

ఈ పెళ్ళిలో నా స్థానం ఏమిటి? ★

---

## గమనిక

అనివార్యమైన కారణాలవలన "రత్తాలు – రాంబాబు" ప్రచురణ నిలిచిపోయినందుకు పాఠకులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాము.

—ఎడిటర్